ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
వేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 199 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | శుక్రవారం 25- 10 - 2024 | వెల - 2 | Digital Edition

# రాష్ట్రానికి ఈ రైల్వేలైన్ ఎంతో అవసరం

**అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం ఆమోదం**

**హర్షం వ్యక్తం చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందని వెల్లడి**



**అమరావతి అక్టోబర్ 24 . (రిపబ్లిక్ న్యూస్ ):**

మొత్తం 57 కిలోమీటర్ల మేర... రూ.2,245 కోట్ల వ్యయంతో అమరావతి అనుసంధాన రైల్వే ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి కోణంలోంచి చూస్తే అమరావతి రైల్వే లైన్ ఎంతో అవసరం అని అన్నారు. అమరావతి రైల్వే కనెక్టివిటీ లైన్ కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నాలుగేళ్ల సమయం పడుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర బ్రిడ్జి కూడా నిర్మాణం జరుపుకుంటుందని, ఈ కొత్త రైల్వే లైన్ పూర్తయితే అమరావతికి దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో కనెక్టివిటీ ఏర్పడుతుందని పవన్ కల్యాణ్ వివరించారు. ఇది ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందని పేర్కొన్నారు. మచిలీపట్నం-కృష్ణపట్నం-కాకినాడ పోర్టులను కూడా అనుసంధానం చేసేలా ఈ ప్రాజెక్టు తీసుకురావడం హర్షణీయమని అన్నారు.



# ఏపీ మంత్రి నారా లోకేశ్‌తో కొరియా సంస్థల ప్రతినిధుల భేటీ

- వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్న దక్షిణ కొరియాకు చెందిన ఎగ్జిమ్ బ్యాంక్ ప్రతినిధులు
- ఏపీలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అందిస్తున్న రాయితీలను వివరించిన మంత్రి లోకేశ్
- పెట్టుబడులకు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని కొరియా సంస్థల వెల్లడి

ఏపీ మంత్రి నారా లోకేశ్‌తో దక్షిణ కొరియాకు చెందిన ఎగ్జిమ్ బ్యాంక్ ప్రతినిధులు భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో చెన్నైలోని దక్షిణ కొరియా కాన్సుల్ జనరల్ కిమ్ చాంగ్ యున్‌తో పాటు, ఎగ్జిమ్ బ్యాంక్ ఆఫ్ కొరియా ఈడీసీఎఫ్ ప్రతినిధులు కెవిన్ చోయ్, జంగ్ వాన్ రియూ తదితరులు భేటీ అయ్యారు.



ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అందిస్తున్న రాయితీలను ఎగ్జిమ్ బ్యాంక్ ప్రతినిధులకు మంత్రి లోకేశ్ వివరించారు. రాష్ట్రాభివృద్ధిలో కొరియా సంస్థలు భాగస్వామ్యం కావాలని లోకేశ్ విజ్ఞప్తి చేస్తూ.. పరిశ్రమలకు త్వరితగతిన అనుమతుల మంజూరుకు ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డును పునరుద్ధరించామని వివరించారు.



# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మరో గౌరవ ఆథిత్య ఆహ్వానం

**ఐక్యరాజ్య సమితి సమావేశాలకు భారత ప్రతినిధిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపిక**

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 24 . (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కి మరో గౌరవ ఆథిత్య ఆహ్వానం అందింది. 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలు అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో నవంబర్ నెలలో 18-22 వరకు జరుగనున్నాయి .న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సమావేశంలో మన భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అవకాశం కల్పించారు. ఐక్యరాజ్య సమితి సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా మాట్లాడేందుకు అవకాశం కల్పించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,

-మిగతా 2లో

# ఐదోవ విడతలో భాగంగా 4,10,000 రూపాయల చెక్కులను సీఎం చంద్రబాబు నాయుడుకు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల అక్టోబర్ 24 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అందించిన 4,10,000 రూపాయల విలువగల చెక్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేయడం జరిగింది మంత్రి ఫరూక్ తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం వారిని ఆదుకోవాలని పిలుపునివ్వడంతో నంద్యాల ప్రజలు ముందుకొొచ్చి వారి వంతు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని ఆ చెక్కులను విడతల వారీగా అందిస్తున్న దానిలో భాగంగా ఐదోవ విడతలో సీఎం చంద్రబాబు నాయుడు గారికి 4,10,000 రూపాయల విలువ గల చెక్కులను ఇవ్వడం జరిగిందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు వరద బాధితులను ఆదు కోవడంలో ముందుకొచ్చిన వారందరికీ మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు . అలాగే ఇంకా ప్రజలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు

# ఎన్నికల్లో కాపులు ఇచ్చిన ప్రతి హామీని సీఎం అమలు చేస్తారు

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 24 రిపబ్లిక్ న్యూస్ ):**

గుంటూరులోని తాడేపల్లిలో కాపు కార్పొరేషన్ లో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగడిచిన ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం చంద్రబాబు అమలు చేస్తారని స్పష్టం చేసిన మంత్రి సవిత ,2014-19 కాపుల అభివృద్ధికి అమలు చేసిన పథకాలను మరోసారి అమలు చేయబోతున్నామని,అన్ని జిల్లాల్లోనూ కాపు భవనాల నిర్మాణాలు చేపట్టబోతున్నా మని మంత్రి సవిత తెలిపారు సమావేశంలో అధికారులు పాల్గొన్నారు



# కర్నూలు జిల్లా డీఈవోగా ఎస్ శ్యామ్యూల్ పాల్.



**కర్నూలు, అక్టోబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::**

అంకితభావం, క్రమశిక్షణ కలిగి విధులు నిర్వహిస్తే ఎంతటి వారైనా ఉన్నత స్థానం లోకి వెళతారనేందుకు నిదర్శనం ఈ కథనం. కర్నూలు జిల్లా డీఈవోగా ఎస్ శ్యా మ్యూల్ పాల్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా డిఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేస్తున్న ఎస్ శ్యా మ్యూల్ పాల్ ను జిల్లా విద్యాధికారిగా ప్రభుత్వం నియమించడం పట్ల పలు వర్గాలు హర్షం వ్యక్తం అవుతున్నది. శ్యామ్యుల్ పాల్ కర్నూలు జిల్లాలో విద్యాశాఖలో జూనియర్ జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతల్లో చేరి పనిపట్ల గౌరవాన్ని కలిగి నిబద్ధతతో విధులు నిర్వహించారు.

2లో

# నంద్యాల జిల్లాలో మెరిసిన ఆణిముత్యం

**నంద్యాల పట్టణానికి చెందిన దళిత అమ్మాయి ఎంఏ చరిత్ర విభాగంలో కర్ణాటక యూనివర్సిటీ ఫస్ట్**

**బెంగళూరు యూనివర్సిటీలో ఒకేసారి 5 గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత, నంద్యాల అమ్మాయిదే సింధుజ**

**నా తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే నాకు పేరు ప్రఖ్యాతలు**

**సివిల్స్ చదివి మన రాష్టానికి, దేశానికీ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని నా కోరిక**

పాములపాడు అక్టోబర్ 24 రిపబ్లిక్ న్యూస్

వివరాలు 2లో



# నంద్యాల జిల్లాలో మెరిసిన ఆణిముత్యం

నంద్యాల పట్టణానికి చెందిన పసేద్దుల, సింధుజా ఎంఏ చరిత్ర, విభాగంలో కర్ణాటక యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ రావడం మరియు అంతేకాకుండా " 5 " గోల్డ్ మెడల్స్ వచ్చాయి. నంద్యాల జిల్లా కు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషం అని తల్లీ తండ్రులు తెలియపరుస్తున్నారు. ఒక మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన వ్యక్తి, సింధుజా అని అన్నారు.

సింధుజా ఫ్యామిలీ కుటుంబ వివరాలు:-సింధుజ తల్లి భారతి (విజయలక్ష్మి )గోనెగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి)లో పీహెచ్ఎన్ గా విధులు నిర్వర్తిస్తుంది.తండ్రి, పసేద్దుల. అరుణ్ కుమార్ ప్రవేట్ కంపెనీ లో జాబ్ చేస్తున్నాడు.తల్లీ, వల్తాటి. భారతి (విజయలక్ష్మి ).వీరికి ముగ్గురు సంతానం మొదటి అమ్మాయి డాక్టర్. పసేద్దుల. అనూష పెళ్లి అయిపోయింది. అల్లుడు డాక్టర్ జెట్టి.రాజేష్ మరియు తమ్ముడు డాక్టర్. పసేద్దుల అనుదీప్. డాక్టర్ చదువు అయిపోయి తిరుపతిలో డాక్టర్ గా ప్రవేట్ హాస్పిటల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు, మిగిలిన అమ్మాయి సింధుజ.

సింధుజ తల్లిదండ్రుల మాటల్లో:- ఈ కాలంలో ఆడపిల్లలకు చదువు ఎందుకు అని చదుకొని ఎవరిని ఉద్ధరిస్తుంది అని, పెళ్లి చేసి అత్తారింటికి పంపే ఈ రోజుల్లో,మా ముగ్గురు పిల్లలకు మేము ఎంతో కష్టపడి మేము తినొ తినకనో, మా రెక్కలు ముక్కలు అయ్యేలా పిల్లలకు చదివిస్తే చాలు అని చెప్పి, చదువులకు ఎంత ఖర్చు అయినా కానీ అని అప్పులు చేసి చదివించాము.మేము ఒక దళిత కుటుంబంకు చెందిన వారము. ఒక దీపం ఒక గదికి మాత్రమే వెలుగును ఇస్తుంది. కానీ చదువుల దీపం, ఒక కుటుంబాన్ని చదువుల వల్ల, రూపు రేఖలే మారుస్తాయి. మనము ఏదైనా మన పిల్లలకు ఇప్పుడు జెనరేషన్ లో ఆస్తి, ఏమైనా ఉంది. అంటే అది ఒక చదువే అని సింధుజా నాన్న అరుణ్ చెప్తున్నారు.ఇప్పుడు మా అమ్మాయి సింధుజా ఇలా బెంగళూరు యూనివర్సిటీలో ఒకేసారి "5" గోల్డ్ మెడల్స్ వచ్చాయి. అంటే ఇంతకన్నా ఇంకేమి కావాలి ఏ తండ్రీ కైనా. పిల్లలు ఉన్నత చదువులు చదువు తుంటే, ఇంకా చదివించాలి,అనిపిస్తుంది. కాబట్టి మా అమ్మాయి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను కూడ చాలా తేలికగా ఎక్కొచ్చు అని, అంతేకాకుండా చదువును కష్టపడకుండా ఇష్టంతో చదవాలి. అని మా అమ్మాయి నిరూపించింది.ఇంకాపై చదువులకు నా కూతురుని సివిల్స్ చదివించాలని, నా కోరిక, నా ఆశ అని, ఒక ఆడ పిల్ల తండ్రి గా అరుణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కూతురు ఇంతటి ఘనత కీర్తి,తెచ్చిపెట్టిన అంతేకాకుండా కూతురు ఇలా యూనివర్సిటీ ఫస్ట్ వచ్చేసరికి తల్లీ భారతి ఆనంద భాష్పాలు మురిపించాయి. తల్లీ (భారతికి) కూతురు ఇలా పేరు త్యావడం చాలా గర్వకారణం అని,మా లాంటి కూతురు ప్రతి ఒక్కరి ఇంట్లో ఇలా మేధస్సు కలిగి ఉండాలని, ఇప్పుడు ఉన్న సమాజంలో ఆడపిల్లలు చాలా జాగ్రత్త ఉండాలని చెడు ఆలోచనలకూ వెళ్లకుండా మన తల్లీ తండ్రుల పేరు నిలబెట్టాలని, కోరుకుంటుంది.

**సింధుజ చదుకున్న ప్రదేశాలు:**

నంద్యాల పట్టణంలో గుడ్ షేపర్డు, ఇంగ్లీష్ మీడియం స్కూల్, నంద్యాల. 10వ తరగతిలో 9.7 ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యారు.

శ్రీ చైతన్య కాలేజీ విజయవాడ 2016 లో ఇంటర్మీడియట్ బైపీసీ లో 90% ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చాయి.

2020,గ్రాడ్యుయేట్ నారాయణ ఐఏఎస్ అకాడమీ హైదరాబాద్ 9.3.సీజీపీ. బ్యాచిలర్స్ అఫ్ ఆర్ట్స్. తరువాత పోస్ట్ గ్రాడ్యుయేట్ 2023,లో కర్ణాటక యూనివర్సిటీ లో 7.77.సీజీపీ ఏ, యూనివర్సిటీ ఫస్ట్ "5" గోల్డ్ మెడల్స్ వచ్చాయి.

బెంగళూరు యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ ,సెంట్రల్ కాలేజీలో గోల్డ్ మెడల్,వినంత కాలేజీలో గోల్డ్ మెడల్, 58టీహెచ్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ వారికే నరసయ్య గోల్డ్ మెడల్, 58టీహెచ్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, కే.వీరతప్ప గోల్డ్ మెడల్ వచ్చాయన్నారు.

**గోల్డ్ మెడలిస్టు సింధుజ మాటల్లో:-**

నేను ఇంత వరకు చదివాను అంటే, నాకు మా అమ్మే కారణం మా అమ్మ కు ప్రత్యేకంగా నేను ఋణ పడి ఉంటాను అని కచ్చితంగా చెప్పుకుంటాను.

ఈరోజు నాకు గోల్డ్ మెడల్స్ వచ్చాయి అంటే, నేను ఊహించలేదు, అది ఒక్క దేవుడు కె సాధ్యం. అంతేకాకుండా, యూనివర్సిటీలో 5 మెంబెర్స్ ని ఎంచుకున్నారు. నేను అప్పుడు అనుకున్నాను నేను కనీసం 5 మెంబెర్ అయి ఉంటే చాలు అనుకున్న, కానీ సింధుజా యూనివర్సిటీ ఫస్ట్-1.అని వాళ్ళు చెప్పడంతో నా ఆనందానికి అవధులు లేవు. అదే నాకు చేసిన దేవుడు మేలు,మొదట యూనివర్సిటీ ఫస్ట్ పెట్టినందుకు. దేవుడు కి, మరియు, నాకు చదువు చెప్పిన ప్రొఫెసర్ లు, నాగారత్న , మరియు నాకు చాలా యూనివర్సిటీలో సహాయ, సహకారాలు, అందించిన నాగారత్న కి ప్రత్యక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాగరత్న నాకు మా అమ్మ లాగా నన్ను చూసుకున్నది.అంతేకాకుండా యూనివర్సిటీ చైర్మన్ శశిధర్, ప్రొఫెసర్ ఉషా, ప్రొఫెసర్, షేక్.మస్తాన్ వాళ్ళు నాకు నా మెడల్స్ కి నాకు తోడ్పడునారు. వీళ్లకు కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను.అంతేకాకుండా లైబ్రరీ కూడా ధన్ పాల్ చాలా తోడ్పడ్డాడు.

**మా తల్లీ తండ్రులు, అప్పులు చేసి, నన్ను**

చదివిస్తున్నారు, నేను సివిల్స్ చదవాలని ఆశ ఉంది. నా తల్లీ తండ్రుల ఆశయాలను, నెరవేర్చలానే సంకల్పంతో, సివిల్స్ చదవాలి అని నా ఆశ, నా ఆశయం, దేవుడు దయ తో ఉన్నత చదువులు చదివి నంద్యాల జిల్లా కు, మన రాష్టానికి మన దేశానికీ, దేశాభివృద్ధికి, తోడ్పడాలి, అన్నదే నా ప్రధాన లక్ష్యం అన్నారు

ప్రజా రిపబ్లిక్ " సెలక్షన్ కమిటీ మెంబర్ హల్చల్" కథనానికి స్పందన.

## నంద్యాల క్రీడా ప్రాంగణంలో విచారణ చేసిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర సెక్రటరీ.

## వివాదాస్పద కమిటీ మెంబర్ని క్రీడా విధుల నుంచి తొలగింపు.

**నంద్యాల, అక్టోబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల పట్టణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీల ప్రాంగణంలో జరిగిన సంఘటనపై ప్రజా రిపబ్లిక్ దినపత్రికలో ""సెలక్షన్ కమిటీ మెంబర్ హల్చల్""వార్త కథనానికి స్పందించిన అధికారులు. క్రీడా ప్రాంగణంలోనే విచారణ జరిపిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర సెక్రెటరీ భానుమూర్తి. ఘటనపై ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ శ్రీనాథ్, రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల అబ్జర్వర్ రాఘవ, ఫెన్సింగ్ క్రీడా జిల్లా కోచ్ లక్ష్మణ్ తదితరులు నుండి వివరాలు సేకరించడం జరిగింది. సెలక్షన్ కమిటీలో మెంబర్గా ఉన్న వారి కుటుంబ సభ్యులు క్రీడల్లో పాల్గొంటున్నప్పుడు స్వచ్ఛందంగా మా కుటుంబ సభ్యులు క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని తెలుపవలసిన అవసరం ఉందని, ఈ విషయంలో నియమ నిబంధనలను అతిక్రమించి సంబంధిత కమిటీ సెలెక్టర్లకు, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వని చాగలమర్రి జెడ్పి హైస్కూలు పీఈటీగా విధులు నిర్వహిస్తున్న ఆశాజ్యోతి ని వెంటనే సెలక్షన్ కమిటీ నుంచి తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ స్టేట్ సెక్రటరీ భానుమూర్తి మాట్లాడుతూ పిల్లలు క్రీడల్లో పాల్గొంటున్నప్పుడు తల్లిదండ్రులు సెలక్షన్ కమిటీలో ఉండరాదని అటువంటి వారి పైన చర్యలు తీసుకుంటామని, అలాగే వివాదాస్పద కమిటీ మెంబర్ గా గుర్తింపు తెచ్చుకున్న ఆశా జ్యోతి భర్త కూడా ప్రభుత్వ ఉద్యోగాన్ని తన విధులకు సెలవు మంజూరు చేయించుకున్నాడా లేదా తదితర వివరాలన్నీ సేకరించాలని క్రీడా నిర్వాహణ అబ్జర్వర్ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ లకు ఆదేశించినట్లు తెలిపారు. ఏది ఏమైనా క్రీడలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందని అప్పుడప్పుడు ఇలాంటి చిన్న చిన్న సంఘటన జరిగితే వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇంతకుముందు అలా జరగకుండా చూసుకుంటామని తెలిపారు.




# 'అధికార' చరిత్రకు పరిశోధక చికిత్స

భన్వర్ మేఘ్వంశీ. రాజస్థాన్‌కు చెందిన రచయిత, పాత్రికేయుడు, దళితోద్యమ కార్యకర్త. ఈయన రాసిన ఆత్మకథనాత్మక రచన తెలుగు అనువాదం "నేనెందుకు హిందువును కాలేకపోయాను?" ఆవిష్కరణ ఈ మధ్య రెండు తెలుగు రాష్ట్రాలలోను జరిగింది. తండ్రి హెచ్చరికను పెడచెవిన పెట్టి మరీ ఆర్ఎస్ఎస్‌లో చేరి, ఒకసారి అయోధ్య కరసేవకు కూడా వె?ళ్లిన మేఘ్వంశీ, సంఘ్‌లో కులవివక్ష కారణంగా తప్పుకున్నారు. హైదరాబాద్ 'లామకాన్'లో జరిగిన కార్యక్రమంలో మేఘ్వంశీ సంఘ్‌లో తన అనుభవాలను స్వయంగా వివరించారు. ఆర్ఎస్ఎస్ స్థాపన 1925లో జరిగితే, మూడేళ్లకే అది రాజస్థాన్‌కు వ్యాపించిందని, అంబేద్కర్ వాదం మాత్రం 1990ల దాకా రాలేదని ఆయన చెప్పారు. ఆ సందర్భంగా, మేఘ్వంశీని ఒక ప్రశ్న అడిగాను: అంబేద్కర్ ప్రభావం లేకపోతే, సంఘ్ దళితులకు మేలుచేయదని, అందులో చేరవద్దని మీ నాన్న మీకు సలహా ఎట్లా ఇవ్వగలిగారు? ఆయనకు ఆ అవగాహన ఎట్లా కలిగింది? అందుకు మేఘ్వంశీ సమాధానం, "అంబేద్కర్ ప్రభావం లేదు కానీ, గాంధీ ప్రభావం ఉన్నది. కాంగ్రెస్ చేపట్టిన సంస్కరణాత్మక హరిజనోద్ధరణ కార్యక్రమాల ప్రభావం, రాజ్యాంగం ద్వారా వచ్చిన సంక్షేమం, హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారా అమలులోకి రావడం, ఈ కారణాల వల్ల రాజస్థాన్ దళితులు ఇటీవలి కాలం దాకా కాంగ్రెస్ వైపే ఉంటూ వచ్చారు." దళితులు ఎక్కడా ఎదురుచూపుల్లో మిగలలేదు. అందిన ఆధారంతోనే అడుగులు వేశారు.

ఆధునిక భారతదేశ చరిత్ర ఎంత అసమగ్రం అంటే, భౌగోళికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా కూడా కొన్ని స్థలాలు, శ్రేణుల ప్రయాణం ఇంకా అక్షరాలకు ఎక్కలేదు. మనం చరిత్ర అని చదువుకుంటున్నదానిలో ఎన్నో ఖాళీలు, విస్మరణలు, అగాధాలు! జాతీయోద్యమచరిత్ర అంతా ఉత్తరాది పురాణమే తప్ప, దక్షిణాదికి చెందిన నేతల, కార్యకర్తల, ప్రజల కథనాలే కనిపించవు! అట్లాగే, సామాజికంగా అట్టడుగున ఉన్న ప్రజాశ్రేణులు స్వాతంత్ర్య పోరాటానికి, జాతీయోద్యమవిలువలకు చేసిన దోహదాల స్మరణ ఏ దినోత్సవాలలోనూ వినము. స్థానికంగా పుట్టి పెరిగి ప్రభావశీలంగా మారిన ఉద్యమాల గురించి పెద్దగా చెప్పుకోము. గాంధీ 'హరిజన' అంశాన్ని జాతీయోద్యమానికి కీలకంగా పరిగణించకముందే, దేశంలోని దళితులకు ఆరాధ్య నాయకుడిగా, ఆశాజ్యోతిగా అంబేద్కర్ కనిపించకముందే, దేశవ్యాప్తంగా సామాజిక ప్రజాస్వామ్యవాదానికి బీజాలు పడ్డాయని గ్రహించము.

సామాజికోద్యమాల చరిత్రకారుడు జంగం చిన్నయ్య రాసిన "ఆధునిక భారత నిర్మాణానికి దళితుల దోహదం" (దళిత్స్ అండ్ మేకింగ్ ఆఫ్ మోడర్న్ ఇండియా) అన్న పుస్తకం, కులనిర్మూలనా భావాల శతాబ్దాల చరిత్రను వివరిస్తూ, భారతదేశంలో ఈ చైతన్యం వలసవాద పూర్వదశకు, అనంతరదశకు నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నదని అంటారు. భారతదేశంలో ఆధునికత వలసపాలన ఫలితమేనా, స్థానికంగా మూలాలు లేవా అనే ప్రశ్నకు, చిన్నయ్య ఈ రూపంలో సమాధానం ఇచ్చారు. భారతదేశంలో కులనిర్మూలన, కులవ్యతిరేక భావాలకున్న సుదీర్ఘచరిత్రను ఆధునికతా ప్రయాణంలో భాగంగా పూర్వోత్తర వలసవాద మేధావులు పరిగణించకపోవడం అన్యాయం. చిన్నయ్య పుస్తకం జాతీయోద్యమ అధికారిక కథనాలు మరుగుపరచిన మరో చరిత్ర కథనాన్ని ఆవిష్కరించింది. సామాజిక సమానత్వాన్ని స్వాతంత్ర్యానికి ఒక ముందస్తు షరతుగా చేయడం ద్వారా దళిత ఉద్యమం జాతీయవాదానికి గొప్ప చేర్పు ఇచ్చిందని ఆ పుస్తకం సూచిస్తుంది. హిందూ శిష్టవర్గాల జాతీయవాదానికి ప్రతివాదాన్ని నిర్మించి, ముందుకు తీసుకువెళ్లినవాడిగా బాబాసాహెబ్ అంబేద్కర్‌ను చిన్నయ్య పేర్కొంటారు. అదే సమయంలో తెలుగు ప్రాంతాలలో, స్థానికంగా ఎదిగిన దళిత నాయకత్వం గురించి, నాటి రాజకీయాలలో వారి ప్రమేయం గురించి వివరంగా పేర్కొంటారు. అంబేద్కర్ కంటె ముందే, అంబేద్కర్ ప్రభావం సోకక ముందే, అనేక మంది దళిత సామాజిక కార్యకర్తలు దేశవ్యాప్తంగా కార్యక్షేత్రంలో ఉన్నారు. అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని తమ వ్యక్తీకరణను విస్తరించుకుంటూ వెళ్లారు. దేశవ్యాప్తంగా అట్లా ఎదిగిన పాయలన్నీ అనివార్యంగా, సహజంగా అంబేద్కర్ మహానదిలో కలసిపోయాయి. అటువంటి పాయలలో ఒకటి ఆది హిందూ/ ఆది ఆంధ్ర ఉద్యమం. నాటి హైదరాబాద్ రాజ్యంలో ఆ పతాకాన్ని చేతబట్టి, తన ప్రభావాన్ని బ్రిటిష్ ఆంధ్రలో కూడా విస్తరించినవాడు భాగ్యరెడ్డి వర్మ.








భాగ్యరెడ్డి ఉద్యమం గురించి చెప్పడమే కాకుండా, ఆయన వైఖరులను విశ్లేషించారు చిన్నయ్య. హిందూ సంస్కర్తల కార్యప్రణాళికకు లోబడి పనిచేసి, వారి గుర్తింపును పొందినవాడిగా భాగ్యరెడ్డి వర్మను చిన్నయ్య వ్యాఖ్యానించారు.

విడిగా తను ప్రాతినిధ్యం వహిస్తున్న సామాజిక శ్రేణితో మాత్రమే పనిచేయకుండా, ఆనాటి హైదరాబాద్ సమాజంలో ఉన్న శిష్ట సంస్కర్తలతో కలసి భాగ్యరెడ్డి ముందుకు నడిచారు. ఆ క్రమంలో ఆయన అనేక అవమానాలు, ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నారు. నిజాం పాలన కావడం వల్ల, ప్రభుత్వం నుంచి దళితులకు లభించే సానుకూలపరిగణనను వినియోగించుకుంటూ, ఆ నాటి నగరప్రముఖులలో ఒకరిగా భాగ్యరెడ్డి ఎదిగారు. 1917లో విజయవాడలో జరిగిన చరిత్రాత్మక ఆదిమాంధ్ర మహాసభకు భాగ్యరెడ్డి అధ్యక్షుడిగా ఆహ్వానితులయ్యారు. తెలుగులో మొట్టమొదటి మహానవల 'మాలపల్లి'లో ఒక పాత్రగా నిలిచినప్పటికీ, భాగ్యరెడ్డివర్మకు అనంతర కాలంలో తెలుగువారి సామాజిక చరిత్రలో పెద్ద స్థానం లభించలేదు. 1938లో మరణించిన భాగ్యరెడ్డి స్మృతి పూర్తిగా అణగారిపోకుండా ఆయన కుటుంబం, ఉద్యమసహచరులు కాపాడుతూ వచ్చారు కానీ, ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం, దళిత రాజకీయాలతో సహా అన్నీ మారిపోయాయి. 1985 తరువాత ఉమ్మడి తెలుగురాష్ట్రాలలో దళిత చైతన్యం వెల్లువెత్తింది కానీ, ఒకనాటి నైజాము రాజ్యంలో గొప్ప సంస్కర్తగా, దళిత కార్యకర్తగా నిలిచిన భాగ్యరెడ్డికి రావలసిన గుర్తింపు రాలేదు.

భాగ్యరెడ్డి వర్మ, అరిగే రామస్వామి, బి.ఎస్. వెంకట్రావు, శ్యామ్‌సుందర్ వంటి వారితో కూడిన హైదరాబాద్ దళిత ఉద్యమ ప్రస్థానాన్ని చరిత్రీకరించిన పి.ఆర్. వెంకటస్వామి పుస్తకం "అవర్ స్ట్రగుల్ ఫర్ ఎమానిసిపేషన్" దశాబ్దాలపాటు అలభ్యంగా మసకబారిపోయింది. తెలంగాణ మలిదశ ఉద్యమం అందుకుంటున్నవేళ, పరిశోధించి, విస్మృత చిహ్నాల స్ఫూర్తిని పునరుద్ధరించాలన్న సంకల్పం వల్ల భాగ్యరెడ్డి ప్రధానకథనాలలోకి రాసాగారు. చెల్లాచెదరుగా ఉన్న తెలంగాణ దళిత చైతన్యకథనాలను కఠోరశ్రమతో పోగుచేసి, మిగిలిన వ్యక్తులతో మాట్లాడి గొప్పకృషి చేసినవాడు సంగిశెట్టి శ్రీనివాస్. అలనాటి తెలంగాణ వికాసోద్యమంలో పరిశోధకుడిగా ఆదిరాజు వీరభద్రరావు ఎంతటి పని చేశారో, సంగిశెట్టి శ్రీనివాస్ పాతికేళ్ల కిందట మొదలయిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పరిశోధకుడిగా అంతటి పాత్ర నిర్వహించారు. తెలంగాణ జర్నలిజం చరిత్ర, కథాసాహిత్య చరిత్ర, అనేక జీవిత చరిత్రలు, ఆంధ్ర ప్రాంత, అగ్రవర్ణ రచయితలతో సహా అందరి అలభ్యరచనల సేకరణ, చేసిన సంగిశెట్టి ఇప్పుడు, బహుజన సాహిత్యం మీద ప్రత్యేకంగా గురిపెట్టారు.

భాగ్యరెడ్డి వర్మ కుమారుడు ఎం.బి. గౌతమ్ రాసిన 'భాగ్యోదయం', గెయిల్ ఆమ్ వెట్ రాసిన "దళిత్స్ అండ్ ది డెమొక్రాటిక్ రివల్యూషన్", అబ్బసాయిలు రాసిన "దళిత్ రీడర్‌షిప్ ఇన్ ఇండియా" వంటి పుస్తకాలు కొన్ని తప్ప, పాతికేళ్ల కింద తెలంగాణ, హైదరాబాద్ దళిత ఉద్యమం గురించి పెద్దగా సమాచారం అందుబాటులో లేదు. దొరికిన వాటిని క్షుణ్ణంగా అధ్యయనంచేసి, విశ్వవిద్యాలయాలలోని పరిశోధక వ్యాసాలు, ఇంకా అనేక ఉద్యమచరిత్ర గ్రంథాలు, ఆత్మకథలు, పత్రికలు వీటన్నిటిని శోధించి భాగ్యరెడ్డి వర్మతో పాటు, ఆ నాటి తెలంగాణ దళిత నాయకుల విశేషాలన్నీ సంగిశెట్టి ఆవిష్కరించారు. తన అన్ని సాహిత్య, సాహిత్యేతర పరిశోధక ప్రచురణల్లోనూ దళిత కోణాన్ని, సమాచారాన్ని అంతర్భాగం చేశారు. ఈ మధ్యనే విడుదలైన సంగిశెట్టి శ్రీనివాస్ "తెలంగాణ దళితోద్యమ చరిత్ర" ఆధునిక తెలుగు సామాజిక చరిత్రలన్నిటిలోనే ప్రత్యేకమైనది, విశిష్టమైనది. ఇందులోని సమాచారం అంతా సంగిశెట్టి సుమారు రెండు దశాబ్దాలుగా పోగుచేస్తూ వస్తున్నదే. దళితశ్రేణుల నిర్వచనాలను, బౌద్ధకాలం నుంచి మూలాలను సంగిశెట్టి ఇందులో చర్చించారు. ఆసఫ్ జాహి కాలం నుంచి ఆధునికతా ప్రయాణాన్ని సూచించారు. దళితుల సాంప్రదాయ వృత్తులు, వారి కళారూపాలు, ఉద్యమాలలో దళితుల స్థానం, దళితుల సొంత ఉద్యమాలు, వీటన్నిటినీ సంగిశెట్టి శ్రీనివాస్ ఈ పుస్తకంలో విపులంగా చర్చించారు. ఈ పుస్తకంలోని బలం, కేవలం చరిత్ర పుస్తకం కావడం కాదు. చరిత్రలు విస్మరించిన చరిత్రపుస్తకం కావడం. మౌలిక ఆధారాలను, ఆకరాలను సేకరించడంలో అగ్రవర్ణచరిత్రల విషయంలో లభించినంత సౌలభ్యం ఇటువంటి చరిత్రలలో దొరకదు.

అంబేద్కర్ కంటె మూడు నాలుగు సంవత్సరాలు ముందుపుట్టిన భాగ్యరెడ్డి వర్మ, హేతుబద్ధ వివేచనను, పౌరాణిక కథనాలను ప్రశ్నించే కుతూహలాన్ని, సామాజిక సమానత్వ ఆదర్శాన్ని అలవరచుకున్నారు. అంటే ఆయన మెలగిన సమాజంలో, ఆయా ప్రగతిశీల భావాలు ఉనికిలో ఉన్నాయన్న మాట. దళితులు ఒకప్పుడు దేశపాలకులని, అందుకని రెడ్డి అని పేరుచివర ఉండాలని కుటుంబ శైవ గురువు సూచన మేరకు, భాగ్యరెడ్డి అన్నపేరు ఆయన తల్లిదండ్రులు పెట్టారు. మతప్రచారకుల ద్వారా కూడా ఆత్మాభిమాన సందేశాలు అందుతూ ఉండేవన్నమాట. అంబేద్కర్ కంటె ముందే సామాజిక న్యాయ, సమానత్వ భావాలను విస్తృతంగా ప్రచారం చేసిన భాగ్యరెడ్డి వర్మ, 1930 ప్రాంతంలో చరిత్రాత్మక రౌండ్ టేబుల్ సమావేశానికి ముందు, అంబేద్కర్ ప్రాతినిధ్యాన్ని సమర్థించడం ద్వారా ఆయన నాయకత్వాన్ని అంగీకరిస్తున్నట్టు సూచించారు. స్వాతంత్ర్యానంతరం భాగ్యరెడ్డి కుమారుడు కాంగ్రెస్ తరపున శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. సమకాలంలో భాగ్యరెడ్డికి, ఇతర దళిత సంస్కర్తలకు మధ్య సమన్వయమూ ఉండేది, విభేదాలు కూడా ఉండేవి. భాగ్యరెడ్డి వర్మ జీవితాన్ని, ఆచరణను కథనం చేస్తూ రాసిన ప్రత్యేక చరిత్ర గ్రంథం "దళితోద్యమ వేగుచుక్క భాగ్యరెడ్డి వర్మ" కూడా సంగిశెట్టి శ్రీనివాస్ ఈ ఏడాదే ప్రచురించారు.

ప్రాంతీయ, శ్రేణీయ చరిత్రల ద్వారానే సమగ్రమైన భారత చరిత్ర నిర్మితమయ్యేది. సంగిశెట్టి శ్రీనివాస్ రాసిన 'తెలంగాణ దళితోద్యమ చరిత్ర' అందుకు ఒక మంచి నమూనా. పరిశోధనా, సత్యాన్వేషణా కాలం చెల్లిన విలువలైన రోజుల్లో ఇంతటి నిష్ఠాగరిష్టుడైన పరిశోధకుడు ఉండడం తెలుగువారికి లభించిన మంచి అవకాశం.

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మరో గౌరవ ఆథిత్య ఆహ్వానం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని, భారత దేశం, ఆంధ్ర ప్రదేశ్ గర్వించే విధంగా అంతర్జాతీయ వేదిక లపై నడుచుకుంటానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం చెప్పారు.

## కర్నూలు జిల్లా డీఈవోగా ఎస్ శ్యామ్యూల్ పాల్.

సాదారణ ఉద్యోగి నుండి అంచలంచలుగా డిఈవో స్థాయికి ఎదిగారు. తన తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేసి ఆకస్మికంగా మరణించడంతో కుటుంబ బాధ్యతలు మీద పడటంతో శామ్యూల్ పాల్ అనివార్యమైన పరిస్థితిలో తన మెడిసిన్ విద్యను వదులుకొని జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలలో చేరారు. చదువులో అత్యంత ప్రతిభ పాఠవాలు కలిగిన ఆయన శ్రీశైలం ఏపీ రెసిడెన్షియల్లో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యను నాగార్జునసాగర్ లో పూర్తి చేసుకున్నారు. జిల్లా విద్యాశాఖలో పరిపాలనాదక్షుడిగా ఆయనకు పేరుంది. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంలో పని రాక్షసుడిగా సుదీర్ఘమైన అనుభవం ఉంది. ఉన్నతాధికారులు ఏ పని అప్పచెప్పినా తిరకరణ శుద్ధిగా పనిచేయడం ఆయన నైజం అని జిల్లా విద్యాశాఖలో అనుకుంటుంటారు. విద్యారంగంలో జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారు. జిల్లాకు అనేక అవార్డులు తీసుకురావడంలో ఆయన కృషి అనిర్వచనీయం. వినయమూ, విధేయత కల్గిన ఆయన ఉపాధ్యాయ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇదే జిల్లాలో అంచలంచలుగా ఎదిగి, ఉన్నత అధికారిగా జిల్లా డీ ఈ ఓ గా నియమితులవ్వడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. వివాదరహితుడిగా, విద్యాశాఖలో గణనీయమైన విద్యాభివృద్ధికి కృషి చేయడంలో ఆయన పాత్ర చాలా ఉంది. పదవ తరగతి పరీక్షల సందర్భంగా 24 గంటలు పనిచేస్తూ అన్ని స్థాయిలోని అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు స్తూ .. జిల్లాకు వచ్చిన ప్రతి డీఈవోలకు మక్కువైన అధికారిగా పనిచేయడం పట్ల ఆయనకు పేరుంది. జిల్లా విద్యాశాఖ చరిత్రలో ఆయన కంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. జిల్లా డి ఈ ఓ గా నియమితుడవ్వడం పట్ల అభినందనలు వెల్లువగా వస్తున్నాయి.

# సర్వే సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## మండల సర్వేయర్లకు సూచనలిస్తున్న డీఎస్ఎల్వో భరతకుమార్

**మదనపల్లె, అక్టోబరు 24 రిపబ్లిక్ న్యూస్** రైతు లు, ప్రజల నుంచి సర్వే పరంగా వచ్చే అర్జీల ను సత్వరం పరిష్కరించాలని డిస్ట్రిక్ సర్వే ల్యాండ్ రికార్డు ఆఫీసర్ (డీఎస్ఎల్వో) బి.భర తకుమార్ మండల సర్వేయర్లను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం డివిజనలోని 11 మండలాల సర్వే యర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎస్ ఎల్వో మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స రీఅడ్రసల్ సర్వీసెస్(పీజీఆర్ఎస్) వచ్చే అర్జీలను ఎప్పటిక ప్పుడు త్వరితగతిన, సక్రమమైన మార్గంలో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా సర్వేహద్దుల గుర్తింపు కోసం వచ్చే రైతులను పదేపదే తిప్పుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఈనెలాఖరులోగా పూర్తి చేసి సచివాల యం, మండలాల వారీగా నివేదిక ఇవ్వాలని మండల, గ్రామ సర్వేయర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇనస్పెక్టర్లు బీకేవెంకటరమణనాయుడు, కె.రవిచంద్ర,



# ఆర్జీయం అధ్యాపకునికి డాక్టరేట్





**నంద్యాల అక్టోబర్ 24 ( ):** నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ గాయకులు ప్రభాకర్ కుమారుడు రతన్ కుమార్ నంద్యాలలోని ఆర్ జి ఎం ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తూనాడు. గురువారం

కె ఎల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీ పొందారు. రతన్ కుమార్ డాక్టరేట్ పొందడంతో కళాశాల చైర్మన్ శాంతి రాముడు , మేనేజింగ్ డైరెక్టర్ మిద్దె శివరాం , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ ,కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ , హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ సోఫియా ప్రియదర్శిని ,కళాశాల అధ్యాపక సిబ్బంది పట్టణ ప్రముఖులు, డాక్టరేట్ అవార్డును డాక్టర్ రతన్ కుమార్ స్వీకరించడం తో అందరూ అభినందనలు తెలియజేశారు. ప్రముఖ ఆశా నటుడు సూపర్ హిట్ సినిమా బలగం దర్శకుడు వేణు చేతుల మీదుగా రతన్ కుమార్ డాక్టరేట్ అందుకున్నారు

## పాములపాడులో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న





**పాములపాడు అక్టోబర్ 24 (రిపబ్లిక్ న్యూస్):**-పాములపాడులోని, ఎస్సీ కాలనీలో జరుగుతున్న పారిశుధ్య పనులను పంచాయతీ కార్యదర్శి పి.నాగశేషులు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న లు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సి.సి ఉత్తర్వుల మేరకు ఎస్సీ కాలనీలో ఉన్న చెత్తాచెదారాన్ని, మురికి కాలువలను, కలుషిత ప్రదేశాలను శుభ్రపరిచి, బ్లీచింగ్ పౌడర్ ను, వేస్ట్ ఆయిల్ ను చల్లించడం జరిగిందన్నారు. ఈ పారిశుద్ధ్య కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను నంద్యాల జిల్లా కలెక్టర్ చీఫ్ సెక్రటరీకి పంపడం జరిగిందన్నారు. గ్రామాల పరిశుభ్రతతోనే, పర్యావరణ పరిరక్షణతోనే ప్రజలకు రోగాలు రాకుండా ఉంటాయన్నారు. గ్రామ ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని ఎక్కడంటే అక్కడ వేయకుండా, గ్రామ పారిశుధ్య కార్మికుల రిక్షా గాని, ట్రాక్టర్ గాని మన కాలనీలకు వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు-పచ్చదనం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మనమందరం కూడా చేయి చేయి కలిపి సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దుదాం అన్నారు.

## కబడ్డీ, చెస్ జిల్లాస్థాయి క్రీడల పోటీలకు విద్యార్థుల ఎన్నిక



**పాములపాడు అక్టోబర్ 24(రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లాలో ఈ నెల 24,25 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ఎస్ జి ఎఫ్ నిర్వహిస్తున్న క్రీడల పోటీల్లో స్థానిక పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు కబడ్డీ మరియు చెస్ క్రీడల్లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు.

అండర్ -17 కబడ్డీ పోటీలో జిల్లాస్థాయికి ఎన్నికయిన విద్యార్థులు :కె. షాలేం రాజు, యస్. అఫ్రిన్,పి. జయశ్రీ.


అండర్ -14 కబడ్డీకి ఎన్నికయిన విద్యార్థులు :కె. దిల్ రాజు, యన్. శివానంద్, యన్. మల్లేశ్వరి, యమ్. చిట్టెమ్మ.

చెస్ పోటీకి విద్యార్థి యస్. రాకేష్ ఎన్నికయారు.

ఈ సందర్భముగా పాఠశాల ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులు బి. గోపాల్ విద్యార్థులను మరియు క్రీడపాధ్యాయులు కె. రాజశేఖర్ నుఅభినందించారు. జిల్లాస్థాయి క్రీడల్లో కూడా విజయం సాధించాలని క్రీడాకారులకు పాఠశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## కళాశాల విద్యార్థులకు త్రాగునీరు కరువు

**పాణ్యం (రిపబ్లిక్ న్యూస్):** పాణ్యం మండలం లో జూనియర్ కాలేజీకి కొన్నిసంవత్సరాలనుండి త్రాగుటకు నీరు లేదు నాడు - నేడు నిధులు దుర్వినియోగం పై విచారణ చేయాలి అంటూ ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వనము వెంకటాద్రి తెలిపారు. గురువారం జూనియర్ కళాశాల ఆవరణలో ఆయన పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత కొన్ని సంవత్సరాలనుండి త్రాగుటకు నీరు లేక మధ్యన, అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం లో , నాడు - నేడు పనులు కు వచ్చిన నిధులు అధికారు లు జేబుల్లో నింపుకొని ఈ రోజు వరకు మినరల్ ప్లాంట్ వచ్చిందని చెపుతున్నారు కానీ ఎక్కడ కనిపించడం లేదు. ఆ నిధులు ఏమయ్యాయో ఎవ్వరికి తెలియదు. ఈ రోజు విద్యార్థిల కు, అధ్యాపకులకు, త్రాగుటకు నీరు లేక అవస్థలుపడుతున్నా చీమ కుట్టినట్టు కూడ లేదని, నాడు - నేడు పనులల్లో అవినీతి జరిగి నిధులు దుర్వినియోగం చేసిన , హెడ్ మాస్టర్, ప్రిన్సిపాల్ గారిపై తక్షనమే చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలనీ వనం వెంకటాద్రి డిమాండ్ చేసారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్ ఆఫీసును పెద్ద ఎత్తున ఉద్యమాలతో ముట్టడిస్తామని హెచ్చరించారు.



# శ్రీ హజరత్ సయ్యద్ మహెబూబె సుబహాని దర్గ 46 వ ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల అక్టోబర్ 24 (రిపబ్లిక్ న్యూస్):**

స్థానిక 34 వ వార్డు టిడిపి ఇంచార్జి చూరి భాయ్ (అహ్మద్ హుస్సేన్) గారి ఆహ్వానం మేరకు విసీ కాలనీ నందు నిర్వహించిన శ్రీ హజరత్ సయ్యద్ మహెబూబె సుబహాని దర్గ 46 వ ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఉరుసు మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని . సమాజంలో సుఖశాంతులు వర్ధిల్లాలి అంటే అల్లా చల్లని దీవెనలు అందరిపై ఉండాలన్నారు . ఉర్సు మహోత్సవానికి ముస్లింలు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారని . అలాగే నంద్యాల అభివృద్ధి పథంలో నడవాలని అందరూ సంతోషంగా ఉండాలని ఫిరోజ్ , ఫయాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్టు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జైనాబి , నాగార్జున , మాజీ కౌన్సిలర్ కృపాకర్ , దస్తగిరి , ఇసుక చాంద్ , షేక్ మున్నా , స్వామి నాయక్ , జోసఫ్ , షాకీర్ , షరీఫ్ , హుస్సేన్ , రఫీ , గుల్లి , సాయిరాం తదితరులు పాల్గొన్నారు



# పోలీసు సిబ్బందికి వ్యాస రచన పోటీలు నిర్వహించిన పోలీస్ అధికారులు

### నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా గారి ఆదేశాలమేరకు

**నంద్యాల క్రైం, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**

అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై పోలీసు సిబ్బందికి సైబర్ క్రైమ్ నేరాలు నియంత్రణలో యువత పాత్ర అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలలో నుండీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా



ఈ పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయు ఉద్దేశ్యంతో, వీరికి పోలీస్ శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుట, పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో ఈ కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్న తరుణంలో వాటిని నియంత్రించేందుకు యువత అప్రమత్తంగా ఉండి



సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తన జీవితాలు కాపాడుకోవాలని, సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. పోలీసుల సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన చేసుకోవడం,గుర్తించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతులను జిల్లా స్థాయిలో నిర్వహించాలి

**నంద్యాల అక్టోబర్ 24 (రిపబ్లిక్ న్యూస్):**

ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతులను జిల్లా కేంద్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఫ్యాక్టో నాయకత్వం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. "పునాది అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం" శిక్షణా తరగతులను నంద్యాల జిల్లా కేంద్రానికి దాదాపుగా 200 కిలోమీటర్ల పైగా ఉన్న హిందూపూర్ లో ఏర్పాటు చేయడం వలన ఉపాధ్యాయులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మరియు జిల్లా సెక్రెటరీ జనరల్ మాధవస్వామి సుబ్బన్న లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో అనేకమంది ఉపాధ్యాయులు మధుమేహ వ్యాధితో పాటు అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నారు. అంతేకాకుండా మహిళా ఉపాధ్యాయులకు ఉన్న అనారోగ్య సమస్యలతో పాటు కుటుంబం నిర్వహణ బాధ్యతలు కూడా చేపట్టవలసి




ఉంటుందని దీంతో అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు ఇలాంటి పరిస్థితుల్లో పరిగణలోనికి తీసుకొని జిల్లా కేంద్రాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వెంటనే చెల్లించాలని వారు కోరారు పదవీ విరమణ విరమణ పొందిన ఉద్యోగస్తులకు రావలసిన పి.ఎఫ్., ఏపీ. జి .ఎల్. ఐ. వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివయ్య, రామచంద్రారెడ్డి, జాకీర్ హుస్సేన్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ ,ఏపీటీఎఫ్ (19 38) రాష్ట్ర నాయకులు సాంబశివుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు యుటిఎఫ్ నాయకులు అరవింద్, రూట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షఫీ ఉల్లా, అబ్దుల్ కలాం, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

**కర్నూలు, అక్టోబరు 24, రిపబ్లిక్ న్యూస్ ::**

ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్య సిబ్బందిని ఆదేశించారు.

కోడుమూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జనరల్ వార్డు, ప్రసవాల వార్డులను పరిశీలించారు..రోగులతో మాట్లాడారు..వైద్యసేవలు బాగా అందుతున్నాయా అని ఆరా తీశారు.. కేసు షీట్ లను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు సంబంధించి నెలకు ఎన్ని కేసులు వస్తాయని కలెక్టర్ వైద్యులను ప్రశ్నించారు..సుమారుగా 40 కేసులు వస్తాయని వారు తెలిపారు. ఏఏ మండలాల నుంచి రోగులు ఎక్కువగా వస్తారు అని అడిగి తెలుసుకున్నారు. కోడుమూరు, గూడూరు, సి.బెలగల్, దేవనకొండ మండలాల నుండి రోగులు ఎక్కువగా వస్తారని వైద్యులు జిల్లా కలెక్టర్ కు వివరించారు..డా.ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మందులు పంపిణీ చేసే డిస్పెన్సరీని పరిశీలించారు. గడువు తేదీ ముగిసిన మందులు రోగులకు ఇవ్వకూడదని, ఒకటికి రెండుసార్లు గడువు తేదీని చెక్ చేసుకోవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నాగరాజు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## శ్రీశైలం మల్లన్న హుండీ ఆదాయం రూ,2,58 కోట్లు.



**శ్రీశైలం, అక్టోబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఇంచార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

28 రోజులలో భక్తులు సమర్పించిన కానుకల్లో 2,58,56,734 నగదు తో పాటు 379 గ్రాముల 500 మిల్లి గ్రామల బంగారం,8 కేజీల 030 గ్రాముల వెండి ఆదాయంగా చేకూరినట్లు పేర్కొన్నారు. యూఎస్ఏ, కెనడా, మలేషియా, యూఏఈ, సింగపూర్ తదితర దేశాల కరెన్సీ కూడా ఉన్నట్లు తెలిపారు.

# టోల్ ఫ్రీ నెంబర్లు 100,112, 1930 పై అవగాహన ఉండాలి - సిఐ రమేష్

**బండి ఆత్మకూరు,అక్టోబర్ 24,( రిపబ్లిక్ న్యూస్):-** టోల్ ఫ్రీ నెంబర్లపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనీ నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సిఐ రమేష్,ఎస్సై జగన్మోహన్ లు విద్యార్థులకు సూచించారు.గురువారం మండల పరిధిలోని ప్రభాత్ కళాశాలలో ఫార్మసీ విద్యార్థులకు వారు పలు అంశాలపై అవగాహన కల్పించారు.కాలేజీల్లో ర్యాగింగ్,మహిళలు,చిన్న పిల్లల పై అఘాయిత్యాలకు ఒడిగట్టిన, వేధింపులకు పాల్పడిన కఠిన చట్టాలు అమలులో ఉన్నాయన్నారు.అలాగే బాల్య వివాహాలు,వరకట్న వేధింపులు,లైంగిక వేధింపులు,ఈవ్‌టీజింగ్,ప్రేమ పేరుతో ఇబ్బందులకు గురి చేయడం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.ఇలాంటి వాటివల్ల ఇబ్బంది పడినట్లయితే వెంటనే 100, 112, 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలని సీఐ సూచించారు.అలాగే సోషల్ మీడియా ద్వార సైబర్ నేరగాళ్లు అనేకమందిని ట్రాప్ చేసి డబ్బులు గుంజుతున్నారన్నారు.మరి కొంతమంది ఆన్లైన్ బెట్టింగ్, లోన్ యాప్స్ వంటి వాటితో మోసపోతున్నారన్నారు. ఒకవేళ అలా మోసపోయామని గుర్తించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాఘవ సారథి, చాంద్ భాష,వెంకట రమణ విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### రీ సర్వే సమస్యల పరిష్కరమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యం : రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ

**నందికొట్కూరు , అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్) :** రీ సర్వే సమస్యల పరిష్కరమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యమని రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ అన్నారు. నందికొట్కూరు మండల పరిధిలోని 10 బొల్లవరం గ్రామంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను వి ఆర్ ఓ ల ద్వారా తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రీ సర్వే కొలతల్లో తేడాలు, ముటేషన్ కొరకు దాదాపు 93 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి, డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఉమాపతి, మండల సర్వేయర్ త్యాగరాజు, మండల విఆర్ఓలు మనోహర్ గౌడ్, మహేశ్వరి, సుజిత, శ్రీనివాసులు, వెంకట రమణ, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.



## కబడ్డీ, చెస్ జిల్లాస్థాయి క్రీడల పోటీలకు విద్యార్థుల ఎన్నిక

**పాములపాడు అక్టోబర్ 24(రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల జిల్లాలో ఈ నెల 24,25 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ఎస్ జి ఎఫ్ నిర్వహిస్తున్న క్రీడల పోటీల్లో స్థానిక పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు కబడ్డీ మరియు చెస్ క్రీడల్లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు.

అండర్ -17 కబడ్డీ పోటీలో జిల్లాస్థాయికి ఎన్నికయిన విద్యార్థులు :కె. షాలేం రాజు, యస్. అఫ్రిన్,పి. జయశ్రీ.

అండర్ -14 కబడ్డీకి ఎన్నికయిన విద్యార్థులు :కె. దిల్ రాజు, యన్. శివానంద్, యన్. మల్లేశ్వరి, యమ్. చిట్టెమ్మ.

చెస్ పోటీకి విద్యార్థి యస్. రాకేష్ ఎన్నికయారు.

ఈ సందర్భముగా పాఠశాల ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులు బి. గోపాల్ విద్యార్థులను మరియు క్రీడపాధ్యాయులు కె. రాజశేఖర్ నుఅభినందించారు. జిల్లాస్థాయి క్రీడల్లో కూడా విజయం సాధించాలని క్రీడాకారులకు పాఠశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



# రబీ సీజన్ లో పంటల బీమా పథకానికి రైతుల పేర్ల నమోదుకు చర్యలు తీసుకోండి.

**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లింపుకు రైతులను ప్రోత్సహించండి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**




**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::** భారీ వర్షాల వల్ల రబీ సీజన్ లో నష్టపోయిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద నామమాత్రపు ప్రీమియం చెల్లింపుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

గురువారం అమరావతి వ్యవసాయ శాఖ డైరెక్టర్ కార్యాలయం నుండి ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ పంటల బీమా పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, వ్యవసాయ శాఖ అధికారి వైవి మురళీకృష్ణ, అన్ని క్లస్టర్ల ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రబీ సీజన్ లో నష్టపోయిన పంటలకు బీమా పథకానికి అర్హత కలిగిన రైతుల నుండి నామమాత్రపు ప్రీమియం చెల్లించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15 నాటికి పంటల భీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పంటల బీమా పథకానికి రైతులే స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీమియంపై రైతులకు అవగాహన కల్పించడంలో అశ్రద్ధ చేయరాదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో శనగ, వరి, జొన్న, మినుము, వేరుశనగ, ఉల్లి పంటలను గ్రామ, మండల యూనిట్లుగా తీసుకొని డిసెంబర్ 15 లోపు నామమాత్రపు ప్రీమియం చెల్లిస్తే ఏఐసి, ఫ్యూచర్ జనరలి బీమా కంపెనీల నుండి పంట నష్ట పరిహారం అందిస్తాయని కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన సెనగ పంటను గ్రామ యూనిట్ గా తీసుకొని ఎకరాకు 84 రూపాయలు నామమాత్రపు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 28వేల రూపాయలు బీమా వర్తిస్తుందన్నారు. వరి పంటను మండల యూనిట్ గా తీసుకొని ఎకరాకు 126 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 42 వేల రూపాయలు, జొన్న పంటకు మండల యూనిట్ గా తీసుకొని ఎకరాకు 60 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 19,800 రూపాయలు, మినుము పంటకు ఎకరాకు 48 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు19 వేల రూపాయలు వర్తిస్తుందన్నారు. అలాగే వేరుశనగ పంటను జిల్లా యూనిట్ గా తీసుకొని ఎకరాకు 64 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 32 వేల రూపాయలు, ఉల్లి పంటను జిల్లా యూనిట్ గా తీసుకొని ఎకరాకు 90 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 45 వేల రూపాయలు బీమా వస్తుందని ఆమె వివరించారు. అంతకుముందు జిల్లాలో మూడు నెలల్లో చేతికి వచ్చే శనగ పంటను 70 వేల హెక్టార్లలో వేసి మిగిలిన 9 నెలల కాలం వృధాగా ఉంచుతున్నారని అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల సహకారంతో ప్రత్యామ్నాయ పంటల దిగుబడిని ప్రోత్సహించేందుకు అవకాశం కల్పించాలని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ కు కలెక్టర్ నివేదించారు. అలాగే జిల్లాలో మహానంది, ప్యాపిలి, డోన్ పరిధిలోని మండలాల్లో అధిక దిగుబడినిచ్చే అరటిపంటను సంవత్సరం పాటు కొనసాగింపుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కరదీపికలను కలెక్టర్ వ్యవసాయ అధికారులు ఆవిష్కరించారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసు స్టేషన్లో రక్తదాన శిబిరం

**స్వచ్ఛంధంగా పాల్గొని రక్తదానంచేసిన 123 పోలీసు సిబ్బంది, ప్రజలు**




**నంద్యాల క్రైం, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు గురువారం ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్ ఆద్వర్యంలో ఆత్మకూర్ టౌన్ ఇన్స్పెక్టర్ ఓబులేసు రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యాక్రమం నందు ఆత్మకూర్ సబ్ డివిజన్ పోలీసు అదికారులు వారి సిబ్బంది ప్రజలు స్వచ్చందంగా పాల్గొని సుమారు 123 మంది ఆత్మకూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు రక్తదానం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ఏటా అక్టో బర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నామన్నారు. సమాజ భద్రత, రక్షణ క్రమంలో పోలీసులు ప్రాణ త్యాగం చేస్తున్నారని, అమరవీరుల సేవలు, త్యాగాలు స్మరించుకుంటూ సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి పోలీసుల సేవలు, త్యాగాలు, దైనందిన విధులు గురించి ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ప్రజలు, విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ ,వ్యాసరచన పోటీలు మొదలగు కార్యక్రమాలు చేపడుతామన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు బద్రత ,ట్రాఫిక్ నిభందంలు పాటించాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలను కాపాడుకోగలరాని ఆత్మకూరు డీఎస్పీ, పోలీసు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోలీసు అదికారులు సిబ్బంది, డాక్టర్లు వారి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




# లేబర్ మొబిలైజేషన్ పెంచండి




ఇళ్ల నిర్మాణాలను వేగిరం చేయండి.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 24, పబ్లిక్ న్యూస్ ::** ఉపాధి హామీ కింద లేబర్ మొబిలైజేషన్ పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపీఓలను ఆదేశించారు. కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాలు, గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో ద్వామా పిడి, హౌసింగ్ ఈఈ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ లేబర్ మొబిలైజేషన్లో దొర్నిపాడు, మిడుతూరు, జూపాడుబంగ్లా, బేతంచెర్ల, నందికొట్కూరు మండలాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని శుక్రవారం సాయంత్రం తన ఛాంబర్ కు రావాలని సంబంధిత ఏపీఓలను కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 1026 సీసీ రోడ్లకు వర్క్ ఐడి వారీగా పెండింగ్ లో ఉన్న వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలానికి 1000 చొప్పున 28 మండలాలకు 28 వేల సోక్ పిట్ల నిర్మాణాలకు గాను కేవలం 308 మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. అన్ని మండలాలు సోక్ పిట్ల నిర్మాణాలకు ఎస్టిమేట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. 850 పశువుల షెడ్ల నిర్మాణాలకు గాను 268 షెడ్లకు మాత్రమే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశామని మిగిలిన వాటికి ప్రతిపాదనలు పంపిస్తే ఉత్తర్వులు మంజూరు చేస్తామన్నారు. ప్రతి గ్రామ సచివాలయానికి ఒకటి చొప్పున రూఫ్ వాటర్ హార్ వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని ఏపీఓలను ఆదేశించారు.

**ఇళ్ల నిర్మాణాలు వేగిరం చేయుండి.**

**జిల్లా కలెక్టర్.**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఈ వారం 138 గృహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ ఏఈ, డిఈ లను ఆదేశించారు. గతవారం నిర్దేశించిన లక్ష్యంలో 40 గృహాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వందరోజుల ప్రణాళిక లక్ష్యాన్ని అధిగమించేందుకు పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాలన్నీ వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ సర్వే కింద పెండింగ్లో ఉన్న 1526 గృహాల సర్వేను 26 వ తేదీలోగా 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 90 రోజుల హౌసింగ్ మ్యాండేస్ ను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# కార్తీక మాస ఉత్సవాలు.

**ఏర్పాట్లపై సమావేశం.**



**మహానంది, అక్టోబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::** నవంబర్ రెండవ తారీకు నుంచి డిసెంబర్ ఒకటో తారీకు వరకు కార్తీకమాస ఉత్సవాలు మహానంది క్షేత్రంలో వైభవంగా జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా దర్శనం ఏర్పాటు స్నానానికి కోనేరులో అనుమతి కల్పించినట్టు తెలిపారు ఆదివారములు సోమవారములు సామూహిక అభిషేకములు కేదారేశ్వర వ్రతాలు చేసుకోవడానికి తగు ఏర్పాట్లు చేసినారు రెండవ తారీకు సాయంత్రం ఆకాశదీప కార్యక్రమం 15వ తారీకు కార్తీక పౌర్ణమి రోజున కోటి దీపోత్సవం జ్వాలతోరణం 29 30 తేదీలలో లక్ష కుంకుమార్చన లక్ష బిల్వార్చన శాంతి కల్యాణోత్సవము వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో, మహానంది ఎప్పుడు నక్షత్ర పూజారులు రవిశంకర్ అవదాని తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

**గ్రామ సభలో వచ్చిన భూసమస్యలను పరిష్కరిస్తాం.**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**

**కర్నూలు, అక్టోబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::** రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించడం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

గురువారం గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామంలో రీ సర్వే ప్రక్రియ పూర్తయినప్పటికీ రీ సర్వే కి సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయని, అందువల్లనే కుర్నూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం భూ సమస్యలకు సంబంధించి జిల్లా కేంద్రానికి రాకుండా రీ సర్వే జరిగిన గ్రామాల్లోనే గ్రామ సభల్లో సబ్ కలెక్టర్, ఆర్డీఓ, తహసిల్దార్, సర్వేయర్ లాంటి అధికారులందరూ పాల్గొని ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.. సమస్యలకు సంబంధించి అవసరమైతే ఫీల్డ్ కి వచ్చి సర్వే నిర్వహించి, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు.



భూములు సాగుచేసుకుంటున్న వారి వివరాలను అన్నీ జాగ్రత్తగా పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

గ్రామ సభలో విస్తీర్ణంలో కొంతమందికి ఎక్కువ, కొంతమందికి తక్కువ రావడం, మరి కొంతమందికి జాయింట్ ఎల్పీఎం లు రావడం వంటి సమస్యలు వచ్చాయని, ఆ సమస్యలను అన్నింటినీ పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామసభలో స్వీకరించిన దరఖాస్తులలో వీలైనన్ని దరఖాస్తులను ఈరోజే పరిష్కరించాలని, అవసరం అయితే సర్వేయర్లు అందరూ ఫీల్డ్ కి వెళ్లి వెరిఫై చేసి, సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. తొలుత కౌంటర్ లను పరిశీలిస్తూ కౌంటర్ లు అవసరం అనుకుంటే కౌంటర్ లను పెంచుకోవాలని, దరఖాస్తుల నమోదు వేగవంతంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తో మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సీసీ రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ కోరగా, మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఆర్టిసి బస్టాండ్ లో, మరియు పాములపాడు బస్టాండ్ లో ఆకతాయిల నుండి బాలికల(విద్యార్థినిల)కు రక్షణ కల్పించాలి

**జవహర్ నాయక్ (గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు)**

**ఆత్మకూరు/పాములపాడు అక్టోబర్-24(రిపబ్లిక్ న్యూస్):-** ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండులో, మరియు పాములపాడు బస్టాండ్ లో బాలికల(విద్యార్థుల)కు రక్షణ కల్పించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్ నాయక్ అన్నారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో మరియు పాములపాడు బస్టాండ్ లో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల సమయంలో ప్రయాణికులు, కాలేజీ విద్యార్థులు, బడి పిల్లలతో చాలా రద్దీగా ఉంటుంది ఆ సమయంలో కాలేజి విద్యార్థులు కొట్టుకోవడం, బాలికల పట్ల అసభ్య ప్రవర్తన, సెల్ ఫోన్ తో బాలికలకు ఫోటోలు తీయడం, తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి మరియు ఇటీవల కాలంలో తాగుబోతులకు నిలయంగా ఆర్టిసి బస్టాండ్ మారింది. కావున బాలికల రక్షణ నిమిత్తం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు పోలీస్ సెక్యూరిటీ ఏర్పాటు చేసి బాలికలకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.



# సైబర్ కార్యకలాపాలు ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తాయి .

**రుద్రవరం, అక్టోబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::**

హానికరమైన సైబర్ కార్యకలాపాలు ప్రజల భద్రతకు, మన జాతీయ ఆర్థిక భద్రతకు ముప్పు కలిగిస్తాయని సైబర్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై వరప్రసాద్ విద్యార్థులకు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సందర్భంగా ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అనేది కంప్యూటర్ -ఆధారిత నెట్వర్క్ ద్వారా కొందరు వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కంప్యూటర్ నెట్వర్క్ ద్వారా అలాగే మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ నేరగాళ్లు అనేక నేరాలకు పాల్పడుతుంటారని, ప్రధానంగా మొబైల్ ఫోన్లు వంటి ఆధునిక కమ్యూనికేషన్ నెట్వర్క్ ఉపయోగించి పలు రకాల నేరాలకు పాల్పడుతుంటారని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ మొబైల్ ఫోన్లు వ్యసనాలకు కాకుండా మంచి పనులకు ఉపయోగించాలని, వాటిని వాడే సందర్భంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. వ్యాసరచన ప్రజలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుబ్బరాయుడు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com